www.siridaily.com

తెలుగు దినపత్రిక

# సిరి

...People Voice

శుక్రవారం

6-12-2024

1 PM

https://epaper.siridaily.com email: siridailynews@gmail.com, facebook.com/siridailynews, x.com/siridailynews


## హామీలు అడిగితే అరెస్టు చేస్తారా?

**హుస్నాబాద్, డిసెంబర్ 6 (సిరి న్యూస్):** మాజీ మంత్రి హరీశ్ రావు, ఎమ్మె ల్యే పాడి కౌశిక్ రెడ్డిలను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక తెలంగాణ రాష్ట్రం అక్రమ కేసు లకు అడ్డాగా మారిపోయిందని హుస్నాబా ద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం అవుతున్నా ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోవడంపై ప్రశ్నిస్తే, ఫోన్ ట్యాపింగ్ పై ఫిర్యాదు చేయడానికి వెళితే, బంజా రాహిల్స్ సీఐ దరఖాస్తు తీసుకోకుండా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని రెచ్చగొట్టే విధానంగా మాట్లా డారన్నారు. తెల్లవారుజామున ఎమ్మెల్యే ఇంటిముందు పోలీసులను మోహరించి అక్రమం గా అరెస్టు చేశారన్నారు. అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలన్నారు.

### కస్తూర్బా గాంధీ విద్యాలయం ముందు..

## విద్యార్థిని తల్లిదండ్రులు ఆందోళన



**రామాయంపేట, డిసెంబర్ 6 (సిరి న్యూస్):** రామయంపేట కస్తూర్బా బాలికల విద్యా లయంలో బుధవారం పదవ తరగతి విద్యార్థిని భవనం పై నుండి పడి తీవ్ర గాయాలైన విషయం తెలిసిందే. ఈ సం ఘటన నిరసిస్తూ కోమటిపల్లి గ్రామస్తులు, విద్యార్థిని బంధువులు కస్తూర్బా విద్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. విద్యా ర్థినికి తగిన న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థినికి మెరుగైన వైద్యం అందిం చాలని డిమాండ్ చేశారు. సం ఘటన స్థలానికి చేరుకున్న మెదక్ జిల్లా విద్యాధికారి రాధా కిషన్ విద్యార్థినికి మెరుగైన చికిత్స అందిస్తున్నామని, కచ్చితంగా న్యాయం చేస్తామని తెలిపారు.

## బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి

**మెదక్, డిసెంబర్ 6 (సిరి న్యూస్):** మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు కౌన్సిలర్లు, కో కన్వీనర్ కృష్ణ గౌడ్, నాయకులు కలసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ పార్టీ కన్వీనర్ ప్రస్తుత కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు,కొ కన్వీనర్ గడ్డమీద కృష్ణ గౌడ్ లు మాట్లాడుతూ అంటరానితనం, అసమానతలు, వివక్షాలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు, కోట్ల మంది జీవితాల్లో వెలుగు నింపిన మహానుభావుడు అంబేద్కర్ అని అన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ సృష్టికర్త, న్యాయ కోవిదుడు, రాజ్యాంగం ద్వారా దేశానికి దశ, దిశ చూపిన మహానుభావుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు వంజరి. జయరాజ్, ఆర్కే.శ్రీనివాస్ భీమరి కిషోర్, మాజీ కౌన్సిలర్లు సోహెల్, పట్టణ కోకన్వీనర్.జుబేర్ అహ్మద్, మహమ్మద్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

### మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి

# హౌస్ అరెస్టు

### అరెస్టు చేసిన పేట్ బషీరాబాద్ కొంపల్లి పోలీసులు



**మెదక్, డిసెంబర్ 6 (సిరి న్యూస్):** కొంపల్లి పోలీసులు ఎమ్మెల్యేలు, పార్టీ నేతల అక్రమ అరెస్టులకు నిరసనగా హైదరాబాద్ ట్యాంక్ బండ్పై ధర్నాకు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది.ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ బీఆర్ఎస్ శ్రేణుల అక్రమ అరెస్టులు కొనసాగుతున్నాయి. అర్ధరాత్రి నుంచే నాయకులను హౌస్ అరెస్టులు చేయడం తోపాటు అదుపులోకి తీసుకుంటున్నారు. శుక్రవారం మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి గారిని పేట్ బషీరాబాద్ కొంపల్లి పోలీసులు కొంపల్లిలోని వారి నివాసంలో హౌస్ అరెస్టు చేశారు.



## మంత్రి దామన్నపై 'కాట' అభిమానం

### ఘనంగా జన్మదిన వేడుకలు

**ప్రతినిధి (సిరి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యం, వైద్య, కుటుంబ సంక్షేమం, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పుట్టిన రోజు సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్, వారి సతీమణి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ దామన్నను వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించడం జరిగింది.





